



ర్యాలీ చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ఖద్దర్‌పై ఖాకీ మోజు

◆ ఎన్నికల బరిలో నిలవాలన్న కుతూహలం
◆ గుట్టుగా నియోజకవర్గాలపై కసరత్తు



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఖాకీకి.. ఖద్దరుకు అవినాభావ సంబంధం ఉంటుంది. నేతలతో నిరంతరాయంగా సత్సంబంధాలు కలిగుండే పోలీసులు, తామే నేతలుగానూ మారేతే ఎలాగుంటుందన్న ఆలోచనలు నడుస్తున్నట్టు సమాచారం. కొంత మంది ఖాకీలు పోలీసు యూనిఫాం వదిలేసి ఖద్దరుపై మోజు పెంచుకుంటున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల బరిలో దిగేందుకు ఖాకీలు సమయత్తమవుతున్నారు. ఇందుకు అవసరమైన కసరత్తును గుట్టుగా కానిచ్చేస్తున్నారు. మరో ఆరు మాసాల్లోపు సార్వత్రిక ఎన్నికలు రానున్నాయి. దీంతో ముందుగానే ముఖ్య నేతలను కలుసుకుని వారి ఆశీస్సులతో రాజకీయరంగ ప్రవేశం చేయాలన్న యోచనలోనున్నట్టు కనిపిస్తోంది. గతంలో ఇదే రకంగా ఒకరు ఖాకీ వదిలి ఖద్దరు వేసుకుని పార్లమెంటు సభ్యుడు అయ్యారు. సిఐగానున్న గోరంట్ల మాధవ్ చివరి నిమిషంలో ఉద్యోగానికి రాజీనామా చేసి హిందూపురం పార్లమెంట్ టిక్కెట్టును పొందారు. పార్లమెంటు సభ్యుడిగానూ ఎన్నికయ్యారు. అదే తరహాలోనే ఉద్యోగ విరమణ తరువాత రిటైర్డు ఐజి మహమ్మద్ ఇక్బాల్ వైసిపిలో చేరి హిందూపురం అసెంబ్లీకి పోటీ చేశారు. ఆయన అక్కడ గెలవలేకపోయారు. ఆ తరువాత ఎమ్మెల్సీ పదవినిచ్చారు. హిందూపురం ఇన్‌ఛార్జిగా మొన్నటి వరకున్నారు. పై ఇద్దరు కూడా నేతలుగా మారాక, రాజకీయాల్లో రాణించలేకపోయారన్నది రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. పోలీసు అధికారులుగా సక్సెస్ అనిపించుకున్నప్పటికీ రాజకీయ నేతలుగా రాణించలేకపోయారన్న వాదన ఉంది.

పోటీకి నలుగురు

ఉమ్మడి జిల్లాలో కొత్తగా మరో నలుగురు అధికారులు ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నట్టు రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. ఒకరేమో ఏకంగా దీర్ఘకాలిక సెలవుపై కూడా ఉన్నట్టు సమాచారం. అనారోగ్య కారణాల పేరుతో సెలవుపై వెళ్లి ఆయన తరుపున భార్యను రంగంలోకి దింపేందుకు సిద్ధమవుతున్నట్టు రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. పక్క జిల్లాల నుంచి ఇద్దరు అధికారులు కూడా రిజర్వు నియోజకవర్గాలైన శింగనమల, మడకశిర నియోజకవర్గాల్లో పోటీ చేస్తే ఎలాగుంటుందన్న ఆలోచనలోనున్నారు. గతంలో ఇక్కడ పనిచేసి వెళ్లిన ఈ ఇద్దరు కూడా బరిలో నిలిచేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ప్రధానంగా రిజర్వు స్థానాలపైనే ఎక్కువగా ఆసక్తి చూపుతున్న వారున్నారు. స్థానికంగానున్న మరో కింది స్థాయి అధికారి సైతం రేసులో నిలిచే ఆలోచనలోనున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎటువైపు మొగ్గుందన్నది కూడా బేరీజు వేసుకునే పనిలోనున్నారు. బలమున్న వైపు దిగితే పదవిని సులభంగా దక్కించుకోవచ్చునన్న ఆలోచనలోనున్నట్టు తెలుస్తోంది. గతంలో కలిసొచ్చినట్టే ఇప్పుడు కలిసొస్తుందా.? లేదా.? అన్నది చూడాల్సి ఉంది. ఇక రాజకీయ పార్టీలు కొత్త వారికి అవకాశమిస్తారా.? లేక పాతవారినే కొనసాగిస్తారా.? అన్నది కూడా చర్చ నడుస్తోంది. మార్పు ఉంటుందన్న నియోజకవర్గాలపైనే వీరు దృష్టి సారించి, టిక్కెట్టును దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే రాజకీయాలంటే ఇప్పుడు డబ్బుతో ముడిపడిన అంశాలన్నది సర్వత్రా తెలిసిన అంశమే. ఇంత పెద్ద మొత్తంలో ఈ అధికారులు ఖర్చు పెట్టగలరా లేదా అన్న చర్చ కూడా నడుస్తోంది. ఏది ఏమైనా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎంత మంది ఖాకీలు తమ యూనిఫామ్‌ను మార్చి ఖద్దరు ధరిస్తారా అన్నది చూడాల్సి ఉంది.

మాటతప్పిన ముఖ్యమంత్రి

పనిముట్లు, చీపుర్లతో కార్పొరేషన్ కార్మికుల నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

మున్సిపల్ రెగ్యులర్ అవుట్‌ర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగానే వాటిని పూర్తిగా విస్మరించారని మున్సిపల్ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నాడు కార్మికులు ఆందోళన చేపట్టారు. పనిముట్లు, చీపుర్లు, పార్లతో సుభాష్ రోడ్డు, టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్ ప్రాంతాల్లో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, ఏపీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఉద్యోగ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ, అధ్యక్షులు ఎన్టీఆర్ శీనా, గుర్రాజు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో మున్సిపల్ కార్మికులకు అనేక హామీలు ఇచ్చారన్నారు. సిపిఎస్ రద్దు, మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయడం, సమాన పనికి సమాన వేతనం, జీవో నెంబర్ 010 ప్రకారంగా వేతనాలు ఇస్తామనే తదితర సమస్యలను వారం లోపు పరిష్కరిస్తానంటూ హామీలు ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నా ఆయన కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలుకు నోచుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించకుంటే జగన్మోహన్‌రెడ్డి కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సమస్యల పరిష్కారం కోరుతూ కలిసిసొచ్చే అన్ని సంఘాల్ని కలుపుకుని సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు స్వామి, తిరుమలేష్, లక్ష్మీనారాయణ, ఎం.వరలక్ష్మి, లక్ష్మీనరసమ్మ, కృపమ్మ, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పు హర్షణీయం : కాలవ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో హైకోర్టు సాధారణ బెయిల్ ఇవ్వడం సంతోషంగా ఉందని, ఈ తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు బహిర్గతం అయ్యాయని టిడిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు తెలిపారు. హైకోర్టు నారా చంద్రబాబు నాయుడుకు పూర్తి స్థాయి బెయిల్ మజూరు చేయడంపై ఆయన సోమవారం నాడు హర్షం వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పు ప్రజాకాంక్షను ప్రతిబింభిస్తోందన్నారు. ప్రాథమిక ఆధారాలు లేకుండా అత్యంత దుర్మార్గంగా జగన్ సర్కారు చంద్రబాబును అరెస్టు చేసిందన్న తమ వాదనలు ఈరోజు నిజం అయ్యాయన్నారు. ఈ కేసులో చంద్రబాబుకు 17ఎ సెక్షను వర్తిస్తుందని సుప్రీంకోర్టు కూడా త్వరలో ఉత్తర్వులు వెలువరిస్తే కడిగిన ముత్యంలా చంద్రబాబు మనముందుంటారని చెప్పారు.

విశ్వవిద్యాలయంలో రాజకీయ నేతల విగ్రహాలా.?

◆ ఎస్కెయులో వైఎస్ఆర్ విగ్రహ ఏర్పాటును విరమించుకోండి ◆ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన



ఎస్కె యూనివర్సిటీ ముఖద్వారం వద్ద నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయంలో రాజకీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయడం సిగ్గుచేటుగా ఉందని విద్యార్థి సంఘాల నేతలు తెలిపారు. ఎస్కెయులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి సంఘాల నేతలు యూనివర్శిటీ ఆవరణంలో నిరసన తెలిపారు. ఈ నిరసనలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయి స్వామి, ఎఐఎస్ఎ యూనివర్సిటీ కార్యదర్శి రాజు నాయక్, పిడిఎస్‌యు నగర అధ్యక్షులు శంకర్ హాజరై మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో రాజకీయ నాయకులు విగ్రహాలు పెట్టడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. విశ్వవిద్యాలయం అనేది రాజకీయాలకు అతీతంగా ఉండాలన్నారు. విసి తన పదవి కాపాడుకోవడం కోసమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దగ్గర మెప్పు పొందేలా వైఎస్ఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అనుకుంటున్నారన్నారు. యూనివర్సిటీ అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన విసి ఇలా విగ్రహాల ఏర్పాటుపై సమయాన్ని కేటాయించడం సిగ్గుచేటన్నారు. యూనివర్సిటీలో పలు విభాగాల రద్దుకు నిర్ణయాలు తీసుకుని ఇప్పటికే అయన విద్యార్థుల ఆగ్రహానికి గురయ్యారన్నారు. మళ్లీ ఇప్పుడు విగ్రహాల అంశాన్ని తెరపైకి తెచ్చి యూనివర్సిటీని భ్రష్టుపట్టించే చర్యలకు పూనుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వేళ విగ్రహాలు ఏర్పాటు చేయాలనుకుంటే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధులు ఈ జిల్లాలో చాలామంది ఉన్నారని, వారి విగ్రహాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. విశ్వవిద్యాలయం ఆవరణలో రాజకీయ నాయకుల విగ్రహాలు పెడితే వామపక్ష విద్యార్థి సంఘాలుగా అడ్డుకుంటామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గిరి, శివ, చంద్రానాయక్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నాయకులు హరికృష్ణ, నారాయణస్వామి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గవర్నర్, రేపు రాష్ట్రపతి రాక

పుట్టపర్తిలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు



ద్రౌపతిముర్ము



ఎస్.అబ్దుల్ నజీర్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సత్యసాయి బాబా 98వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పుట్టపర్తికి సోమవారం నాడు గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, 22 మంగళవారం రాష్ట్రపతి ద్రౌపతిముర్ము రానున్నారు. గవర్నర్, రాష్ట్రపతి పర్యటన వివరాలను అధికారులు సోమవారం నాడు వెల్లడించారు. 21న గవర్నర్ గన్నవరం విమానాశ్రయం నుంచి బెంగళూరుకు వెళతారు. అక్కడ నుంచి 22న చిలమత్తూరు మండలం మొరంపల్లి వద్ద ఉన్న రక్ష అకాడమీకి చేరుకుంటారు. అక్కడి నుంచి 12 గంటలకు రోడ్డు మార్గాన పుట్టపర్తికి చేరుకుంటారు. మధ్యాహ్నం 2:45 గంటలకు సత్యసాయి విమానాశ్రయానికి చేరుకుని రాష్ట్రపతి ద్రౌపతిముర్ముకు స్వాగతం పలకనున్నారు. రాష్ట్రపతి 22న మధ్యాహ్నం 2:45 గంటలకు చేరుకుంటారు. అక్కడ నుంచి 2:50 నిమిషాలకు ప్రశాంతి నిలయానికి చేరుకుంటారు. 3:15 నిమిషాలకు సాయి కుల్వంత్ హాలులో బాబా సమాధిని దర్శించుకుంటారు. 4:15 గంటలకు సత్యసాయి యూనివర్సిటీ 42వ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా రాష్ట్రపతి పాల్గొంటారు. 5:30 గంటలకు ప్రశాంతి నిలయం నుంచి సత్యసాయి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు. గవర్నర్ 22న 6:45 గంటలకు చిలమత్తూరు రక్ష అకాడమీకి చేరుకుంటారు.

రాష్ట్రపతి ,గవర్నర్ రాక సందర్భంగా పుట్టపర్తిలో పటిష్ట బందోబస్తు

పుట్టపర్తి రూరల్: సత్యసాయి బాబా జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు పుట్టపర్తికి గవర్నర్, రాష్ట్రపతి రానున్న నేపథ్యంలో పోలీసులు పటిష్ట పోలీస్ భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. భద్రతా ఏర్పాట్లకు సంబంధించి ఎఎస్ఎల్ భద్రత సిబ్బందితో కలిసి కలెక్టర్ పి.అరుణ్ బాబు, డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, రవి ప్రకాష్ , శ్రీ సత్య సాయి, అనంతపురం జిల్లా ఎస్పీలు ఎస్‌వి.మాధవ్‌రెడ్డి, అన్బురాజన్‌లు పుట్టపర్తి విమానాశ్రయంలో సోమవారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రశాంతి నిలయం, సత్యసాయి విమానాశ్రయంలో రాష్ట్రపతి దిగే ప్రాంతంలో చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి నుంచి రాష్ట్రపతి రోడ్డు మార్గం ద్వారా ప్రశాంతి నిలయంకు చేరుకోనున్న నేపథ్యంలో రోడ్డుకు ఇరువైపులా భారీ గేట్లు ఏర్పాటు చేశారు. సాయి కుల్వంత్ హాల్, శ్రీనివాస్ గెస్ట్ హౌస్, సాయి హీరా కన్వెన్షన్ హాల్ ప్రాంతాలను ట్రస్ట్ సభ్యులతో కలిసి అధికారులు పరిశీలించారు. భక్తులు, పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్, డిఐజిలు అధికారులకు సూచించారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

గ్రామ పంచాయతీ కార్మికులు, స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని సిఐటియు జిల్లా నాయకులు, గ్రామ పంచాయతీ ఉద్యోగులు కార్మికుల యూనియన్ జిల్లా గౌరవధ్యక్షులు టి.గోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ అధ్యక్షతన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం గౌరవాధ్యక్షులు గోపాల్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, నాయకులు ఎన్టీఆర్ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీల్లో పని చేసే గ్రామ పంచాయతీ కార్మికులకు సరైన వేతనాలు లేవన్నారు. ఇస్తున్న అరకొర వేతనాలు, నెలలు తరబడి బకాయిలు పెట్టారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. పంచాయతీల్లో కార్మికులపై రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు పెరిగాయన్నారు. తాడపత్రి మండలం గన్నెవారిపల్లి పంచాయతీలో సర్పంచి తెలుగుదేశం వారు, అధికారం వైసిపి వారికి ఉండడంతో వారి ఇద్దరి మధ్యలో వేతనాలు లేక కార్మికులు నలిగిపోతున్నారని తెలిపారు. తక్షణమే గన్నెవారిపల్లి పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.20 వేలు పెంచాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ధర్నా అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌ను స్పందన గ్రీవెన్స్‌సెల్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన జేసి అక్కడే ఉన్న డిపిఒ ప్రభాకర్‌రావును పిలిచి కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా నాయకులు బాలాజీ నాయక్, మధు, కుల్లయమ్మ, ఎర్రినాగయ్య, పెద్దన్న, రాజు, ఆటో యూనియన్ నాయకులు శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

అర్జీలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వివిధ సమస్యలపై ప్రజలు అందించే అర్జీలకు సత్వరం నాణ్యతగా పరిష్కారం చూపాలని కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఒ గాయత్రి దేవి, ఆర్డీవో గ్రంధి వెంకటేష్, డీఆర్డీఏ పీడీ నరసింహారెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు సుధారాణి, ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి 437 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. అర్జీల పరిష్కారంపై ఆయా శాఖల జిల్లా, మండల అధికారుల పర్యవేక్షణ నిత్యం ఉండాలన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రకి సంబంధించి జిల్లాలో ఈనెల 26వ తేదీ నుంచి జనవరి 26వ తేదీ వరకు 60 రోజుల పాటు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి విస్తతంగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ అశోక్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి, మెప్మా పీడీ విజయలక్ష్మి, డీపీవో ప్రభాకర్ రావు, ఎల్డీఎం సత్యరాజ్, డిటిసి వీర్రాజు, డిఎస్ఒ శోభారాణి, నగర పాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి

8 నుంచి అంగన్‌వాడీల సమ్మెబాట



సమ్మె నోటీసును అందిస్తున్న అంగన్‌వాడీ యూనియన్ నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అంగన్‌వాడీలు దీర్ఘకాలిక ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 8వ తేదీ నుంచి సమ్మెలోకి వెళుతున్నట్లు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రమాదేవి, కోశాధికారి వి.జమున తెలిపారు. సోమవారం ఐసిడిఎస్ నోడల్ ఆఫీసర్ వనజాక్షిని కలిసి సమ్మె నోటీసు అందజేశారు. అనంతపురం అర్బన్, కూడేరు సిడిపిఒలు లళితమ్మ, ధనలక్ష్మిలకూ సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా అంగన్‌వాడీలకు తెలంగాణ కంటే మిన్నగా వేతనాలు చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఇంత వరకు అమలు చేయలేదన్నారు. గ్రాట్యుటీ అమలు చేయాలన్నారు. పెండింగ్ బిల్స్ వెంటనే చెల్లించాలన్నారు. ఆయాలకు ఉద్యోగోన్నతి కల్పించాలని కోరారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలనే తదితర సమస్యలపై డిసెంబర్ 8 నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ అర్బన్ రూరల్ ప్రాజెక్టు లీడర్లు అరుణ, జయభారతి, సెక్టార్ లీడర్లు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న డా॥వై.మధుసూదన్‌రెడ్డి

ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌కు అవార్డు

ప్రజాశక్తి -అనంతపురం

ఈ ఏడాది ఎడ్యుస్కిల్స్ ఎక్సలెన్స్ ప్రిన్సిపల్ ఆవార్డు అనంతపురం జీసెస్ నగర్‌లోని ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మధుసూదన్ రెడ్డికి దక్కింది. గోవాలో జరిగిన కార్యాక్రమంలో నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడేషన్ మాజీ ఛైర్మన్ ప్రొఫెసర్ కెకె.ఆగర్వాల్ చేతుల మీదుగా ప్రిన్సిపల్ ఎక్సలెన్స్ ఆవార్డు-2003ను డాక్టర్ వై.మధుసూదన్ రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భగా ఆయనకు ఎస్వీ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ సి.సోమశేఖర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ చక్రధర్‌రెడ్డి తెలిపారు.

పంట పొలాల్లో కొండచిలువ

పుట్లూరు : మండల పరిధిలోని గరుగు చింతలపల్లి గ్రామానికి చెందిన రాఘవరెడ్డి పొలంలో సోమవారం పెద్ద కొండచిలువ కనిపించింది. దీంతో రైతు భయాందోళనకు గురయ్యాడు. అనంతరం చుట్టుపక్కల రైతులను పిలిచాడు. అయితే అప్పటికే కొండ చిలువ కుందేలును మింగుతుండగా గమణించారు. దీంతో భయాందోళన చెంది రైతులు కొండచిలువను చంపారు.



మృతిచెందిన కొండచిలువ

అన్ని రంగాల్లో వైసిపి విఫలం

మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం పరిపాలనలో అన్ని విధాలా వైఫల్యం చెందిందని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి తెలిపారు. సోమవారం టిడిపి ఆధ్వర్యంలో 39వ డివిజన్‌లో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు, గ్యారంటీ బాండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందన్నారు. టిడిపి, జనసేనను కలుపుకుని 10 అంశాలతో కూడిన గ్యారెంటీ బాండ్లను ప్రజలకు అందజేస్తున్నామని తెలిపారు. నగరం అభివద్ధే ధ్యేయంగా భవిష్యత్తులో పని చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నటేష్ చౌదరి, చేపల హరి, బంగి నాగ, ముక్తియార్, గుర్రం నాగభూషణ, గోపాల్ గౌడ్, బోయపాటి బాలప్ప, జయం బాషా, బుల్లె శివ బాల, జానకి, కృష్ణవేణి పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

ప్రజాశక్తి
www.prajasakti.com

స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

తీవ్ర వర్షాభావ పరిస్థితులతో నష్టపోయిన ప్రతి పంటకూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఒ.నల్లప్ప డిమాండ్ చేశారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా పంటకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సిపిఎం నాయకులు తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఒ.నల్లప్ప మాట్లాడుతూ వాస్తవంగా సాగులో ఉన్న కౌలు రైతులకు పరిహారం చెల్లించాలని, బ్యాంకుల్లో రైతు రుణాలు మాఫీ చేయాలని, ఉపాధి పనులు 200 రోజులు కల్పించి, రోజు కూలి రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో 31 మండలాలకు 28 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిందన్నారు. మిగిలిన మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలన్నారు. అలాగే పంట నష్టపరిహారం అంచనా కోసం ప్రభుత్వం విడుదల చేసిన జీవో.5ను సవరించాలన్నారు. ఇందులోని నిబంధనలు రైతులకు ఉపశమనం కలిగించే విధంగా లేకపోగా తీవ్ర నష్టం చేసేలా ఉన్నాయన్నారు. పంటల సాగుకు బ్యాంకులు పెట్టుబడి రుణం ఇవ్వడానికి నిర్ణయించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే వలసలను నివారించేందుకు ఉపాధి హామీ పథకం కింద 200 రోజులు పని దినాలు కల్పించి రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని, కౌలు రైతుకూ నష్టపరిహారం అందివ్వాలన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు, సాగు చేయని రైతులకు రూ.30వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నాగేంద్ర, పుల్లయ్య, రాముడు, వెంకటేష్, శ్రీరాములు, కుళ్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా నష్టపోయిన ప్రతిపంటకూ నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హరికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఒ.నల్లప్ప, మండల కార్యదర్శి కె.కుళ్లాయప్ప, ఎంఆర్‌పిఎస్ నాయకులు పుల్లప్ప, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆదెప్ప, బాషా, తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి : నష్టపోయిన ప్రతి పంటకూ నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం మండల ఓబులేసు, రైతుసంఘం నాయకులు రాజారామిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం యల్లనూరు మండలంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ విజయకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా నష్టపోయిన ప్రతి పంటకూ నష్టపరిహారం ఇవ్వాలని, సాగులో ఉన్న కౌలు రైతులకు పరిహారం చెల్లించాలని, బ్యాంకు రైతు రుణాల అప్పులు మాఫీ చేయాలి. ఉపాధి హామీ పనులు 200 రోజులు కల్పించి రోజుకు కూలి రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, రైతు సంఘం నాయకులు నాయకులు పాల్గొన్నారు.

శింగనమల : స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో తహశీల్దార్ ఈశ్వరయ్య, ఎఒ అన్వేష్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగులో ఉన్న కౌలు రైతులకు పరిహారం చెల్లించాలని, బ్యాంకుల్లో రైతు రుణాలు మాఫీ చేయాలని, ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజుల పనులు కల్పించి రోజుకు రూ.600 కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లానే కరువు జిల్లాగా ప్రకటించాలన్నారు. పంట సాగు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు, సాగు చేయని రైతులకు రూ.30వేలు, పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఆత్మహత్య చేసుకున్న రైతులకు రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సుంకన్న, ఎర్రిస్వామి, జయరాముడు, శ్రీనివాసులు, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె : వర్షాభావ పరిస్థితుల వల్ల పంట నష్టపోయిన రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి చెన్నారెడ్డి, రైతుసంఘం నాయకులు తరిమెల నాగరాజు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో సిపిఎం నాయకులు తహశీల్దార్ ఉషారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగమ్మ, నల్లప్ప, రాముడు, తదితరులు పాల్గొన్నారు.


సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్లకు వినతి

పెద్దవడుగూరు : స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా నష్టపోయిన ప్రతి పంటకూ నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ నాగభూషణంకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ముఖ్యంగా వర్షాలు రాకపోవడంతో మండలంలో ఎక్కువగా సాగు చేసిన పత్తి, మిరప, వేరుశనగ, ఆముదం, జొన్న, మొక్కజొన్న తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. కావున ఆయా పంటలకు వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండలకేంద్రంలో ఇళ్ల స్థలాలు లేని వారిని గుర్తించి రెండేళ్లు అవుతున్నా ఇళ్ల స్థలాలు ఇవ్వలేదన్నారు. వెంటనే అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, మండల కార్యదర్శి దస్తగిరి, మండల నాయకులు ఈశ్వర్‌రెడ్డి, కుళ్లాయప్ప, క్రిష్ణ, లక్ష్మీదేవి, గీతమ్మ, కాశీంబీ, బాబయ్య, నారాయణ, నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టపోయిన రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం, కౌలు, రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ఉరవకొండ, వజ్రకరూరు తహశీల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించారు. అనంతరం తహశీల్దార్లకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్, విరుపాక్షి మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో సాగు చేసిన పంటలన్నీ దెబ్బతిన్నాయన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రంగారెడ్డి, బాలరంగయ్య, రైతుసంఘం నాయకులు రవికుమార్, సిద్దప్ప, రామచంద్ర, వజ్రకరూరు నాయకులు సుధాకర్, రంగయ్య, విజయ్, షేక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని, బ్యాంకు పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బంగి శివ, నాయకులు మధు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ వాస్తవంగా సాగులో ఉన్న రైతుల, కౌలు రైతులకు పరిహారం చెల్లించాలని, బ్యాంకు రైతుల అప్పులు మాఫీ చేయాలని, ఉపాధి హామీ పథకం కింద 200 రోజులు పనులు కల్పించి రోజుకు రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ మల్లేష్‌ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్.సూరి, రైతుసంఘం మండల కార్యదర్శి జి.వెంకటచౌదరి, మండల నాయకులు టి.పెద్దయ్య, భాస్కర్‌రెడ్డి, నాగభూషణం, నాగపుల్లయ్య, ఓబులేసు, సుబ్బరాయుడు, ఆదెప్ప, తదితరులు పాల్గొన్నారు.



బుక్కరాయసముద్రంలో తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నాయకులు



గుత్తిలో తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఆత్మకూరు : స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ మండలవ్యాప్తంగా సాగులో ఉన్న రైతులు, కౌలు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతురుణాలను మాఫీ చేయాలన్నారు. అనంతరం తహశీల్దార్ సుచరితకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, రాజేశ్వరమ్మ, వెంకటమ్మ, వలి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడం తోపాటు కరువు సహాయక చర్యలు చేపట్టాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకురాలు నాగమణి మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా బొమ్మనహాల్‌ను కరువు మండలంగా ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. మండలాన్ని కరువు మండలంగా ప్రకటిచడంతోపాటు కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఓబులేసు, రాజు, హనుమంతురెడ్డి, షేకన్న, రైతులు, హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

గుత్తి : పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు వి.నిర్మల, మండల కార్యదర్శి బి.రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సి.రమేష్, ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు కార్యదర్శులు కవిత, ఎన్.రేణుకమ్మ, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, సిఐటియు మండల అధ్యక్షులు ఎం.మల్లేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : పంట నష్టపోయిన రైతులను పరిహారం అందజేసి ఆదుకోవాలని సిపిఎం నాయకులు అచ్యుత్‌ప్రసాద్, రఘు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భవిత్, వంశీ, హనుంతప్ప, గోవిందు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి రూరల్ : స్కేల్ ఫైనాన్స్ ఆధారంగా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం స్థానిక డిప్యూటీ తహశీల్దార్‌కు సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జగన్‌మోహన్‌రెడ్డి, హనుమంతురెడ్డి, రాజు, చంటి, తదితరులు పాల్గొన్నారు.

24 గంటల్లో మహిళల అదృశ్యం కేసు ఛేదింపు

నార్పల : మండల పరిధిలోని మాలవడ్లపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ, మూగేతిమ్మంపల్లి గ్రామనికి చెందిన మరో మహిళ అదృశ్యమైన 24 గంటల్లోపు కేసును ఛేదించినట్లు ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. మహిళలు అదృశ్యమైన విషయం తెలుసుకున్న ఎస్ఐ కేసును ప్రతిష్టాత్మకంగా రెండు బృందాలను ఏర్పాటు చేసి కేసును ఛేదించినట్లు తెలిపారు. ఆయా మహిళలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

అనంతపురం : రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్‌వి విద్యాసంస్థల ఛైర్మన్ సి.సోమశేఖర్‌రెడ్డి సూచించారు. సోమవారం స్థానిక ఎస్‌వి డిగ్రీ, పీజీ కళాశాలల్లో రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనాల ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు, కళాశాల వైస్ ఛైర్మన్ సి.చక్రధరరెడ్డి, ప్రిన్సిపల్ వై.మధుసూదనరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ టి.శ్రీనివాసులు, ఎఒ శ్రీనాథ్, ఆర్‌డిటి ఛైర్మన్ తిప్పేస్వామి, నిర్మల్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు ఆనంద్‌బాబు, పురుషోత్తం, విద్యార్థులు మహ్మద్, సుహేల్, ప్రజ్వలిత, అభినయశ్రీ, పూజిత, చిన్మయి, విద్యార్థులు పాల్గొన్నారు.

గార్లదిన్నె వైద్యాధికారిణిగా మంజుల

గార్లదిన్నె : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణిగా డాక్టర్ ఎన్.మంజుల సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ శమింతజ్ పీజీ చేసేందుకు హైదరాబాదు వెళ్లడంతో ఆమె స్థానంలో రోళ్ల మండలానికి చెందిన డాక్టర్ మంజులను నియమించారు.

సివిల్ సప్లయ్ గోడౌన్‌పై విజిలెన్స్ దాడులు

తాడిపత్రి రూరల్ : రూరల్ పరిధిలోని పెద్దపప్పూరు రోడ్డులో ఉన్న సివిల్ సప్లయ్ గోడౌను విజిలెన్స్ అధికారులు మూడు రోజులుగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో దాదాపు రూ.2.79 కోట్ల నిల్వలో వ్యత్యాసాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే గోడౌన్ ఇన్‌ఛార్జి అందుబాటులో లేని కారణంగా గోడౌన్ సీజ్ చేసి తదుపరి చర్యల కోసం తహశీల్దార్ అలెగ్జాండర్‌కు అప్పజెప్పినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐ రామారావు, ఎస్ఐలు శేషగిరి, జైపాల్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిపికి సన్మానం

ఉరవకొండ : ఉరవకొండ మండల ప్రజా పరిషత్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వెలుగొండ నరసింహులును సోమవారం ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మాజీ జిల్లా గౌరవాధ్యక్షులు తిప్పయ్య, జిల్లా నాయకులు హనుమప్ప, సాకే భాస్కర్, వజ్రకరూరు మండల నాయకులు రామాంజనేయులు, ఉరవకొండ మండల నాయకులు ఓబన్న, పాండు, విడపనకల్లు మండల నాయకులు నాగేంద్ర, యూనియన్ నాయకులు నాగరాజు, గోపాల్, లోకేష్, క్రిష్టప్ప, దాసన్న, రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పకడ్బందీగా కులగణన : ఎంపిడిఒ

బుక్కరాయసముద్రం : పగడ్బందీగా కులగణన చేపట్టాలని ఎంపిడిఒ తేజోష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం నుంచి మండల పరిధిలోని వివిధ సచివాలయాల్లో పని చేస్తున్న సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు శిక్షణ

గుత్తి : పట్టణంలోని ఏవో కార్యాలయం వద్ద ఉన్న రైతు భరోసా కేంద్రంలో భూసార పరీక్ష ఫలితాలపై వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.వెంకటరాముడు అధ్యక్షతన సోమవారం శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో ముస్తాక్ అహ్మద్, ఏఈవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్‌పై హర్షం

పుట్లూరు : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబుకు పూర్తిస్థాయి బెయిల్ రావడంతో మండలంలోని కోమటికుంట్ల గ్రామంలో టిడిపి నాయకులు చవ్వా కులశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామచంద్రనాయుడు, జయచంద్రారెడ్డి సత్యన్న, జగ్గయ్య, చెరుకూరి శ్రీనివాసులనాయుడు, మోహన్‌నాయుడు, మురళీనాయుడు, సుధాకర్‌నాయుడు, జనార్దన్‌రెడ్డి, తిరుపతి నాయుడు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయదుర్గం : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు ఉన్నత న్యాయస్థానం రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసినందున సోమవారం రాత్రి పట్టణంలోని వినాయక సర్కిల్‌లో టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మాజీ కౌన్సిలర్లు కడ్డిపుడి మహబూబ్‌బాషా, గాజుల వెంకటేశులు, పోరాళు పురుషోత్తం, వై.వెంకటేశులు, నాయకులు శీన, వేణు, నాగరాజు, యల్లప్ప, ఇనాయత్, తిప్పేస్వామి, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'గడప గడపకూ'

గుత్తి : సమస్యలను గుర్తించి పరిష్కరించడానికే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 15, 16వ వార్డుల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని బసినేపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన టి. రంగనాయకులు కుటుంబానికి రూ. లక్ష ఆర్థిక సాయం చేశారు. అలాగే పలువురికి వైద్య ఖర్చుల కోసం ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబి, గుంతకల్లు మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ నైరుతీరెడ్డి, కబడ్డీ సంఘం జిల్లా అధ్యక్షులు, వైసీపీ యువనేత సిబి.మంజునాథరెడ్డి, తహశీల్దార్ ఎస్.బాబు బాషా, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసులు,కౌన్సిలర్లు మాతంగి అంజలా, నరేష్, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ అకౌంట్ నిర్ణయాన్ని విరమించుకోవాలి

గుత్తి : ప్రభుత్వం ప్రవేశపెట్టిన జెవిడి పథకాలకు జాయింట్ అకౌంట్ నిర్ణయాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జెవిడి, వసతి దీవెన పథకాలను నిర్వీర్యం చేసేందుకే ప్రభుత్వం కొత్త నిబంధన తెచ్చిందన్నారు. నూతన నిబంధనలతో విద్యార్థులు బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గతంలో మాదిరి పథకాలను యధాతథంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న వసతి దీవెన నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేష్, పవన్ గౌడ్, చరణ్, రాజేష్, షాషావలి పాల్గొన్నారు.

బాలల హక్కులను కాపాడటం అందరి బాధ్యత

స్త్రీ,శిశు సంక్షేమ శాఖ పీడీ బిఎన్ శ్రీదేవి



ప్రమాణస్వీకారం చేస్తున్న అతిథులు

బుక్కరాయసముద్రం : బాలల హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్త్రీ, శిశుసంక్షేమ శాఖ పీడీ బిఎన్ శ్రీదేవి తెలిపారు. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బాలల హక్కుల వారోత్సవాలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ఒడంబడిక ప్రకారం బాలల హక్కులు అయిన జీవించే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, రక్షణ పొందే హక్కు, భాగస్వామ్య హక్కులను కావాడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అలాగే బాలలు కూడా తల్లిదండ్రుల మాట వింటూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. కాగా ఆన్‌లైన్ మోసాలకు పిల్లలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా సరే సమస్య ఉంటే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు కానీ, పోలీస్ హెల్ప్‌లైన్ 100కుగానీ, ఉమెన్ హెల్ప్ లైన్ 118గాని ఫోన్ చేసి తక్షణ సహాయం పొందాలని సూచించారు. చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ కృష్ణమాచారి మాట్లాడుతూ పిల్లలు లైంగికంగా ఏ విధంగా గురవుతున్నారనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ లింగానాయక్, సిహెచ్‌ఎల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కృష్ణమాచారి, కెజిబివి ఇన్‌ఛార్జి భవానీ, డిసిపియుఓఆర్‌డబ్ల్యు వసంతలక్ష్మి, సిహెచ్‌ఎల్ స్టాఫ్ ఇర్ఫాన్, సురేష్, నాగలక్ష్మి, సుహాసిని, కేజీబీవీ సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు ఆధ్వర్యంలో ధర్నాలు

ప్రజాశక్తి-తాడిపత్రి

మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు నాయకులు, మున్సిపల్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు అంజి మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఎన్నో సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను చిన్నచూపు చూస్తోందన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్ సెమీస్ కిల్డ్ వేతనాలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, చనిపోయిన కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సకాలంలో పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ డిఇ సుబ్బరాయుడుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి డి.రామాంజనేయులు, ఇంజనీరింగ్ సెక్షన్ అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు జుబేర్, ఓబయ్య, జిపి ప్రసాద్, ధనలక్ష్మి, నాగలక్ష్మి, పారిశుధ్య విభాగం నుంచి అధ్యక్ష, కార్యదర్శులు నరసింహమూర్తి, వన్నూరప్ప, శంకర్, బాల పెద్దయ్య, నల్లప్ప, పుల్లమ్మ, ఆదిలక్ష్మి, అమ్మ లక్ష్మీదేవి, శ్రీరాములు, రాము, రమేష్, అర్జున, నాగేంద్ర, నాగేంద్ర, కార్మికులు పాల్గొన్నారు.

గుత్తి : మున్సిపాలిటీ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు అనుబంధ సంస్థ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా కార్మికులు కళ్లకి నల్ల రిబ్బన్లు ధరించి కార్యాలయం ఎదురుగా నిల్చొని నిరసన తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ స్థానిక నాయకులు ఎన్.రామాంజనేయులు, కె.ఓబులేసు, టి.సుంకన్న, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



తాడిపత్రిలో నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

రాయదుర్గం : మున్సిపల్ కార్మిక సమస్యలు పరిష్కరించేంత వరకూ పోరాటం ఆగదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అన్ని మున్సిపల్ కార్యాలయాల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని వినాయక కూడలి నుంచి పనిముట్లతో కార్మికులు మున్సిపల్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అకౌంటెంట్ ఈశ్వర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు రాము, మల్లేష్, తిప్పేస్వామి, వన్నూరుస్వామి, ఆదిలక్ష్మి, వన్నూరమ్మ, నాగరాజు, తిప్పేరుద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బంగి శివ, సిఐటియు నాయకులు మధు, రమేష్, కృష్ణానాయక్, నాగరాజు, సుభాన్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

అఖిల భారత సహకార వారోత్సవాలు

ప్రజాశక్తి-అనంతపురం



మాట్లాడుతున్న జనరల్ మేనేజర్ సురేఖరాణి

స్థానిక రాయలసీమ సహకార శిక్షణ కేంద్రంలో కేంద్రం ప్రిన్సిపల్ బి.శ్రీనివాసులు అధ్యక్షతన సోమవారం సహకార వారోత్సవ వేడుకలను ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి ఎం. ప్రభాకర్‌రెడ్డి, జనరల్ మేనేజర్ సురేఖరాణి, విశ్రాంత సి.ఇ.ఓ వి.నరసింహారెడ్డి మాట్లాడుతూ సహకార విద్య, శిక్షణ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర సహకార యూనియన్ జాతీయ సహకార యూనియన్లు సహకార రంగంలో ఉన్న సభ్యులు, పాలకవర్గ సభ్యులు, అధికారులకు అనేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకుని సంస్థలను అభివృద్ధిబాటలో పయనించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం అధ్యాపకులు జె.మేధిని, కె.నాగవీణ, సహకార శాఖ అధికారులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సిబ్బంది, వివిద సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

బెలుగుప్ప : మండలంలోని సొసైటీ కార్యాలయంలో సింగిల్‌విండో అధ్యక్షుడు శివలింగ ఆధ్వర్యంలో సోమవారం 70వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం సబ్ డివిజన్ జూనియర్ అసిస్టెంట్ భాస్కర్, సిఇఒ పాండురంగ, సభ్యులు తిమ్మారెడ్డి, ఉప్పర నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

3న బలిజల కార్తీక వనభోజనం

ప్రజాశక్తి-అనంతపురం



కార్తీక వనభోజనం పోస్టర్లను విడుదల చేస్తున్న బలిజ సంఘం నాయకులు

రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 3వ తేదీన కార్తీక వనభోజన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు పాముదాయి వెంకటేష్ తెలిపారు. సోమవారం నగరంలోని శ్రీనివాస్‌నగర్‌లోని రాయలసీమ బలిజ మహా సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి బలిజ కులస్తుడూ కుటుంబ సమేతంగా వనభోజన మహోత్సవంలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో బలిజ యువజన సంఘం అధ్యక్షులు రమేష్, మార్కెట్ ఆనంద్ పగడాల మల్లికార్జున గిరిధర్ రాయల్, న్యాయవాదులు మురళీకృష్ణ, పద్మజ, గౌరవ సలహాదారులు కృష్ణమూర్తి, లక్ష్మీప్రసాద్, ఉపాధ్యక్షులు నాగేష్, సహాయ కార్యదర్శి చలపతి, కార్యవర్గ సభ్యులు అనిల్‌కుమార్, సుబ్రమణ్యం, పెద్దన్న, రామకృష్ణ, ఎస్.ప్రభాకర్, జి.నాగభూషణం, చంద్రశేఖర్, బలిజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీలకు అపుస్మా కృతజ్ఞతలు

ప్రజాశక్తి-అనంతపురం

ప్రయివేట్ పాఠశాల యాజమాన్య సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్సీలు కల్ప లతారెడ్డి, ఎం.వి.రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డికి అనంతపురం జిల్లా ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (అపుస్మా) జిల్లా అధ్యక్షులు కుసుమ పుల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు కడపలో ఎమ్మెల్సీ ఎం.వి రామచంద్రారెడ్డిని అపుస్మా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అపుస్మా జిల్లా నాయకులు నారాయణరెడ్డి, వెంకట్రామిరెడ్డి, గిద్దలూరి వరదరాజులు, గుంతకల్లు నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, రంగేశ్వర్‌రెడ్డి, కేశవ, తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు చెల్లించినా ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వరా..

విద్యుత్ అధికారులపై రైతు ఆగ్రహం

ప్రజాశక్తి-గుంతకల్లు

'లక్షలు సాగు చేసి మిరప పంటను సాగు చేశా.. నీరు సరఫరా కాకపోవడంతో ఎండు దశకు చేరుకుంది.. ఈ సమయంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని డీడీ చెల్లించా.. అయినా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎందుకు ఇవ్వరు..' అంతూ విద్యుత్ శాఖ అధికారులపై ఓ రైతు ఆగ్రహం వ్యక్తం చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. గుంతకల్లు మండలం పాతకొత్త చెరువు గ్రామానికి చెందిన రైతు వడ్ల రవిచంద్రాచారి కుమారుడు సురేష్ తమ పొలంలో విద్యుత్ సరఫరా కోసం డిపి (ట్రాన్స్ ఫార్మర్)ఏర్పాటుకు సెప్టెంబర్ 26న సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ పేరున రూ.23,300 డీడీ తీసి రూరల్ ఇంజనీర్ కార్యాలయంలో ఇచ్చాడు. దీంతోపాటు విద్యుత్ శాఖ అధికారులకు అదనంగా మారో రూ.15 వేలు ముడుపులు చెల్లించానన్నారు. అయినా రెండు నెలలు గడిచినా ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వకపోగా ఒకరిపై మరొకరు చెబుతూ వస్తున్నారని వాపోయాడు. రూ.లక్షలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంట ఎండుదశకు చేరుకుంటోందన్నారు. అయినా అధికారులకు కనికరం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. చేసేది లేక బాధిత రైతు సోమవారం విద్యుత్ కార్యాలయానికి చేరుకుని అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. డీపీ ఏర్పాటుకు సీనియారిటీ సాకు చెప్పి నిర్లక్ష్యం చేస్తున్నారని రైతు అసహనం వ్యక్తం చేశాడు. దీంతో విద్యుత్ సిబ్బంది కార్యాలయానికి తాళం వేసుకుని బయటికి వెళ్లిపోయాడు. తనకు రావాల్సిన డీపీ ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తానని హెచ్చరించాడు.



విద్యుత్ అధికారితో వాగ్వివాదం చేస్తున్న బాధిత రైతు సురేష్

ఓటరు జాబితా పకడ్బందీగా తయారుచేయాలి

కళ్యాణదుర్గం : ఓటర్ల జాబితాలో ఉన్న అవకతవకలను సరిచేసి చివరి లిస్టును పకడ్బందీగా తయారు చేయాలని మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి కోరారు. సోమవారం స్థానిక ఆర్డీఓ సుధారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నియోజకవర్గంలోని పలుగ్రామాల్లో వైసీపీ నాయకులు బీఎల్‌ఓలను బెదిరిస్తున్నారన్నారు. వాలంటీర్ల ద్వారా టీడీపీ కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లను తొలిగించేందుకు సన్నాహాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఓటర్ల జాబితాలు తప్పులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉన్నం మారుతీ, రామాంజినేయులు, ఆర్జీ శివశంకర్, రామన్న, సర్మాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు డిప్యూటీ డిఇఒల నియామకం

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాలో ఖాళీగా ఉన్న గుత్తి, అనంతపురానికి జిల్లా ఉపవిద్యాశాఖ అధికారులను నియమిస్తూ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం డిప్యూటీ డిఇఒ (ఎఫ్‌ఎసి)గా విడపనకల్ మండల ఎంఇఒ-1 బి.శ్రీనివాసరావును నియమించారు. అదే విదంగా గుత్తి డిప్యూటీ డిఇఒ (ఎఫ్‌ఎసి)గా పెద్దపప్పూరు మండల ఎంఇఒ-1 హెచ్.శ్రీదేవిని నియమించారు.

ప్రతిపక్షాలకు కనిపించని అభివృద్ధి



అనంతపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి -అనంతపురం

ప్రతిపక్ష పార్టీల నేతలు 'కళ్లుండీ చూడలేని కబోదుల్లా' వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. సోమవారం నగరంలోని 14, 20వ సచివాలయాల పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆయా సచివాలయాల వద్ద వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి డిస్ప్లే బోర్డులను ఆవిష్కరించారు. తర్వాత వైసీపీ జెండాలను ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే ట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నగరంలో రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు మంజూరు చేయించామన్నారు. వీటిలో ఇప్పటికే రూ.650 కోట్ల వరకూ పనులు పూర్తయ్యాయన్నారు. అభివద్ధిని చూడలేని టీడీపీ, జనసేన నాయకులు గుంతల రోడ్లు అంటూ నిరసన చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నట్లు తెలిపారు. అనంతపురం నియోజకవర్గంలో తాము ఏం చేశామో ప్రజలకు తెలుసని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ ఫయాజ్, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ లక్ష్మన్న, వైసీపీ క్లస్టర్ అధ్యక్షులు జగదీష్, కార్పొరేటర్లు వై.లక్ష్మిదేవి, దేవి, బాబాఫకృద్దీన్, సైపుల్లాబేగ్, వైసీపీ జిల్లా కార్యదర్శి గోగుల రాధాకృష్ణ, సచివాలయ కన్వీనర్లు సత్యనారాయణ రెడ్డి, శివయ్య, చాంద్ బాషా, సురేష్, యల్లప్ప, కృష్ణ, గోవింద్, పరమేష్, రంగ, కవిత, ఆది లక్ష్మీ, స్థానిక వైసీపీ నేతలు బండి శ్రీకాంత్, తిరుపాల్‌రెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : పట్టణంలోని 7వ సచివాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోరాళుశిల్ప అధ్యక్షతన సోమవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విప్ కాపు రామచంద్రారెడ్డి సచివాలయ పరిధిలో జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారుల వివరాల ప్రదర్శన బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, సాబిరాబీ, వైసిపి రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి గౌని ఉపేందర్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ ప్రసాద్, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు శ్రీనివాస్‌యాదవ్, వలిబాషా, వైసిపి పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, తదితరులు పాల్గొన్నారు.

'వై ఎపి నీడ్స్ జగన్'లో నాయకులు

బుక్కరాయసముద్రం : మండలం సిద్ధరాంపురం సచివాలయంలో సోమవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నీలం భాస్కర్, ఎంపిపి సునీత, నాయకులు ఆలూరు రమణారెడ్డి, అంకే నరేష్, జెసిఎస్ మండల కన్వీనర్ పసలూరు బయపరెడ్డి, కొండన్న కల్పన, శ్రీనివాస్‌రెడ్డి, కాలువ వెంకటలక్ష్మి, శివారెడ్డి, దామోదరమ్మ, జగదీశ్వర్‌రెడ్డి, పిట్టు సూర్యనారాయణరెడ్డి, బండి భాస్కర్‌రెడ్డి, డీలర్ శివ, నాగముని, డీలర్ భాస్కర్, చికెన్ నారాయణస్వామి, బుల్లె నారాయణస్వామి, రవికుమార్, ప్రజలు పాల్గొన్నారు

ఉరవకొండ : రాష్ట్రంలోనే ప్రజలకు మేలు జరగాలంటే సిఎం జగన్‌తోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని గ్రామ సచివాలయం-5లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు.. ముందుగా డ్రైవర్స్ కాలనీ వద్ద వైసిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో చంద్రబాబు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేసిన పాపానపోలేదన్నారు. కేవలం టిడిపి కండువాలు కప్పుకున్న వారికి మాత్రమే పథకాలు అందాయన్నారు. అదే సిఎం జగన్ అధికారంలోకి వచ్చాక అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, సర్పంచి లలిత, ఎంపిపి నరసింహులు, జడ్పిటిసీ ఏసీ పార్వతమ్మ, ఇఒఆర్‌డి చంద్రమౌళి, పంచాయతీ సెక్రటరీ పవన్, కురుబ, ఎంబిసి కార్పొరేషన్ల డైరెక్టర్లు గోవిందు, జోగి వెంకటేష్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ మీరం బాషా, మార్కెట్ కమిటీ



రాయదుర్గంలో మాట్లాడుతున్న వక్తలు



ఉరవకొండలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఛైర్‌పర్సన్ సుశీలమ్మ, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త ఓబన్న, మండల, పట్టణ జెసిఎస్ కన్వీనర్లు తేజోనాథ్, ఆసీఫ్, పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, పెన్నఅహోబిలం ఆలయ మాజీ ఛైర్మన్ అశోక్‌కుమార్, మాజీ జడ్పిటిసి తిప్పయ్య, ఎంపిటిసిలు జోగి మంజుల, హొన్నూరుసాబ్, వార్డు మెంబర్లు నీలూరు రత్న, వసికేరి మల్లికార్జున, నాయకులు జోగి భీమన్న, హనుమంతు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే విడపనకల్ మండల పరిధిలోని మాలపురం గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి, జడ్పిటిసి హనుమంతు, పంచాయతీ కార్యదర్శి రమ్య, సచివాలయ కన్వీనర్ రామాంజనేయులు, వైసిపి నాయకులు ప్రకాష్, ఓబులప్ప, వన్నప్ప, సునీల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : మండల పరిధిలోని శిర్పి గ్రామంలో ఎంపిపి పెద్దన్న, కన్వీనర్ మచ్చన్న అధ్యక్షతన సోమవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి నిర్మించిన వాల్మీకి విగ్రహాన్ని పూలమాల వేసి పూజలు చేశారు. అనంతరం పార్టీ జెండాను విశ్వేశ్వరరెడ్డి ఎగరవేశారు. తర్వాత సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షుడు వీరన్న, జడ్పిటిసి మమత త్రిలోక్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు, సింగిల్‌విండో అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, ఎంపిటిసిలు ప్రసాద్, శంకర్‌రెడ్డి, సర్పంచులు ఉమాపతి, రమేష్, నాయకులు గోపాల్, బాబు, అశోక్, రాధాకృష్ణ, రామకృష్ణ, దాస్, శేఖర్, ధనంజయ, కర్ణాకర్, తిమ్మారెడ్డి, హనుమంతురాయుడు, ఇఒఆర్‌డి మాధవరెడ్డి, సచివాలయ సెక్రటరీ రవి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఉరవకొండ

గ్రంథాలయాలతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని పౌర గ్రంథాలయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమా, గ్రంథాలయాధికారి ప్రతాపరెడ్డి, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం రాజేశ్వరి, ఉపాధ్యాయులు, పిఇటి కిరణ్, పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

పుట్లూరు : వారంరోజులుగా మండల కేంద్రంలోని గ్రంథాలయ అధికారి జయరాములు నిర్వహించిన వారోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ప్రేమ్‌కుమార్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి, ఎపిఎంఎస్ ప్రిన్సిపల్ ఓబుళరెడ్డి, రాజశేఖర్, కెజిబివి ఉపాధ్యారాలు భారతి, మునిలక్ష్మి, గ్రంథాలయ అధికారి జయరాములు, రీసోర్స్‌పర్సన్ అనిత, చిన్న, పవన్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నార్పల : వారం రోజుల నుంచి నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, వ్యాసరచన, వకృత్వం, చిత్రలేఖనం, పుస్తక పఠనం తదితర పోటీ పరీక్షలు



మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ సి.శ్రీనివాసరెడ్డి

నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి జీవన, ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, రిటైర్డ్ కండక్టర్ కెఎల్ఎన్ ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుని నసీమా, సీనియర్ పాత్రికేయుడు లక్ష్మీనారాయణ, కోనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం మండల కేంద్రంలో ఘనంగా ముగిశాయి. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ రాముడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌బాబు, విశ్రాంత ఉద్యోగులు శేషగిరిరావు, నారాయణస్వామి, గ్రామ పెద్ద సూర్యనారాయణరెడ్డి, గ్రంథాలయాధికారి పి.వెంకటేశ్వర్లు, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఉపాధ్యాయులు నాగరాజు, కుళ్లాయిస్వామి, పిఇటి లింగంరాజు, పాఠకులు పాల్గొన్నారు.

గుంతకల్లు : గ్రంథాలయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ సి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. వారంరోజులుగా నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం స్థానిక గ్రంథాలయంలో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులకు అవసరమైన పుస్తకాలను గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ భవానీ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ, స్థానిక గ్రంథాలయ అధికారి కమ్మన్న, సహా గ్రంథాలయ అధికారిణి ఎం.హేమలత, రికార్డ్ అసిస్టెంట్ రాము, విశ్రాంత తహశీల్దార్లు రాముడు, చలపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

గుత్తి : పట్టణంలోని గ్రంథాలయంలో సోమవారం నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సమస్యలను గ్రంథాలయాధికారి ఎచ్.రామాంజినేయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ గ్రంథాలయ విస్తరణ కోసం స్థలాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ముందుగా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత గ్రంథాలయాధికారి ఏసీ.సుబ్బన్న, సామాజిక కార్యకర్త సలీం, ఉపాధ్యాయుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : ఈనెల 14వతేదీన ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఇందులో భాగంగా మండల



బుక్కరాయసముద్రంలో మాట్లాడుతున్న సర్పంచి పార్వతి

కేంద్రంలోని గ్రంథాలయంలో అధికారి పున్నం విజయభాస్కర్ అధ్యక్షతన ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సునీత, సర్పంచి పార్వతి, ఎపిటిడబ్ల్యుఆర్ పాఠశాల ప్రిన్సిపల్ ప్రభాకర్, విశ్రాంత గ్రంథాలయ అధికారి సత్యనారాయణ, ఉపాధ్యాయులు చంద్ర, గోపాల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : పట్టణంలోని గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోరాళు శిల్ప మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యాభాండాగారాలు అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలనానరు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ ఇన్‌ఛార్జి అధికారి ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, కౌన్సిలర్లు మమత, శారద, మండల విద్యాశాఖ అధికారిణి నాగమణి, వైసిపి పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వార్డు ఇన్‌ఛార్జి పోరాళు శివ, బషీర్, ఉపాధ్యాయులు రామేశ్వర్‌రెడ్డి, రమేష్, గుమ్మగట్ట లైబ్రరీ ఇన్‌ఛార్జి నాగరాజు, బద్రీనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.



రాయదుర్గంలో విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న వక్తలు